www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradri news Telugu Daily

పేజీలు : 08 వెల : 5/-

ఎడిటర్ : చెంగపాంగు సైదులు, గౌరవ సంపాదుకులు : నివాస్ బట్టు

హైదరాబాద్ : సంపుటి : 03, సంచిక : 243, బుధవారం-01, అక్టోబర్,-2025, Published From : Khammam, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Nalgonda Mahabub Nagar,

**ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి**




4లో..

**పూర్వోదయ పథకం అమలు చేయండి**

**ఆర్థికమంత్రి నిర్మలకు చంద్రబాబు వినతి**





3లో..

# సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- చేసిన పనులు చెప్పుకుంటేనే తెలిసేది
- పార్టీ నేతలతో బాబు టెలికాన్ఫరెన్స్

**అమరావతి,సెప్టెంబర్30:** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేప ట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రాచుర్యం దక్కేలా చేయాలన్నారు. పథకా లను ఎవరికి వారు తమ సొంతం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అప్పు డే చేసిన పనులు ప్రజలకు తెలుస్తాయని అన్నారు. మంగళవారం సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాల నకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని చంద్ర బాబు దిశానిర్దేశర చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇంతకు మించి అన్నట్లుగా విజయం సాధించాలన్నారు. అందుకు కూటమి పార్టీలన్నీ తమ పరిధిలో బలపడాలన్నారు. ఎవరికి వారు కలుపుకుని పోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించాలని కూడా సూచించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గి స్తోందన్నారు సీఎం చంద్రబాబు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకు ండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరి ంచాం.. దీంతో తక్కువ ధరకు విద్యు త్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలి.. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5,,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చంద్రబాబు తెలిపారు.. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఇక, జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. సూపర్ సిక్స్-సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలి? ఓనర్ షిప్ తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం



చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే? ప్రజలు మనవైపే నిలుస్తారు. ప్రజలు మనవైపు ఉంటే? రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.



# బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబర్-30 :** రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.



# వచ్చే జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం



- సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం
- సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం
- ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు రండి

**విశాఖ సదస్సులో ఆలచోనలు పంచుకుందాం**

- ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు
- విజనరీ లీడర్ చంద్రబాబు అంటూ గోయల్ ప్రశంసలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్-30 :** సాంకేతిక ఆధారిత రంగాల అభి వృద్ధే ప్రధాన లక్ష్యం అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో 2026 జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. ఏపీ 15 శాతం ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పని చేస్తుంది.. అలాగే, భారతదేశంలో సరైన సమయంలో, సరైన రీతిలో, సరైన నాయకత్వం అందిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.. అన్నారు. ఏపీలో సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నవంబర్ 14, 15 రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రతినిధుల బృందం రావాలని ఆహ్వానించారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం లేదు.. సరికొత్త ఆలోచనలను పంచుకునేందుకు పెట్టుబడిదారి ప్రతినిధుల బృందాలు రావాలని పేర్కొ న్నారు. ఇక, వ్యాపారం నాకు కొత్తేమీ కాదు.. విశాఖలో ఏడు సార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించడమే నా నిబద్ధత ఏమిటో స్పష్టమౌతోంది.. ప్రతి సారి దావోస్ లో జరిగే సదస్సుల్లో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.అయితే, ఈజీ ఆఫ్ బిజినెస్ విధానంలో ఏపీ అగ్రస్థానంలో కొనసాగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 లక్ష్యంగా ఏపీ సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే మా ధ్యేయం.. ఇక, ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన ఓడ రేవులు ఏపీలో అందుబాటులోకి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతో వేగంగా పారిశ్రామికీకరణ జరిగే అవకాశం దేశంలో ఉంది.. హైదరాబాద్ ఎంతో నివాసయోగ్యమైన నగరం.. అత్యంత అధిక తలసరి ఆదాయం ఉన్న నగరం హైదరాబాద్.. గతంలో హైదరాబాద్ ను అలా అభివృద్ధి చేసే అవకాశం నాకు లభించింది.. మరో నగరం అమరావతిని కూడా అభివృద్ధి చేసే అదృష్టం నాకు దొరికింది.. ఏపీలో పుష్కలంగా నదీ జలాల లభ్యత ఉందని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబు నా పెద్దన్న.. సంస్కరణల ఆర్కిటెక్ట్ అని పేర్కొన్నారు. ఇక, ఐటీ రంగంలో చంద్రబాబు కృషి ప్రశంసనీయం.. ఈ రోజు దుర్గాష్టమి, చెడుపై మంచి విజయం సాధించిన రోజు అన్నారు. ఇక, విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 7వ సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించ బోతున్నారు. వైజాగ్ మంచి అందమైన నగరం.. పెట్టుబడులు పెట్టేందుకు అనువైన నగరం విశాఖపట్నం.. మనందరి మంచి భవిష్యత్తు కోసమే భాగస్వామ్యం అవసరం అని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ సంస్కరణలతో వినియోగ దారులకు మంచి ప్రోత్సాహం కలిగిస్తుంది అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ చెప్పుకొచ్చారు.

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్




**హైదరాబాద్, సెప్టెంబర్-30 :** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

- ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు
- తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య

**హైదరాబాద్, సెప్టెంబర్-30 :**

సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మేము మా ఇల్లుగా భావిస్తున్నాం అని జితేంద్ర పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు. తన కుటుంబానికి, సీనియర్ అధికారులు, స్నేహితులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జితేంద్ర చివరగా.. తెలంగాణ పోలీస్ అభివృద్ధి కొనసాగాలి. నిరంతర శిక్షణ, సాంకేతికత, మానవ సామర్థ్యాల వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలని అన్నారు.డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తన అనుభవంతో అద్భుతంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నానని అన్నారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు



సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమీలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, రాష్ట్ర పోలీసులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిం దని కొనియాడారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేకమంది ప్రాణా లను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందని, సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేదించామని స్పష్టం చేశారు. మరణించిన తల్లిని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు.

# బీహార్ తుది ఓటరు జాబితా విడుదల



**న్యూఢిల్లీ, సెప్టెంబర్-30 :** బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తి చేసిన కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా తుది జాబితాను విడుదల చేసింది. ముసాయిదా జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫిర్యాదులు, అభ్యంతరాలను పరి గణనలోకి తీసుకొని దీనిని ప్రకటిం చినట్లు పేర్కొంది. దీంతో మరికొన్ని రోజుల్లోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం కనిపిస్తోంది. బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అనేక వివాదాలకు నెలవుగా మారింది. చివరకు పూర్తి చేసిన ఎన్నికల సంఘం.. ఇందుకు సంబం ధించిన ముసాయిదా జాబితాను నెల క్రితం ప్రకటిం చింది. అభ్యంత రాలు వెల్లడించేందుకు గడువు ముగియడంతో తాజాగా తుది జాబితా విడుదల చేసినట్లు ప్రకటించింది. ఓటర్లు తమ వివరాలను సంబంధిత లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చని బిహార్ సీఈవో సూచించారు.

# శ్రీ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో కంటి అద్దాల పంపిణీ



**సంస్థాన్‌నారాయణపురం సెప్టెంబర్ 30(భద్రాద్రి న్యూస్):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కీర్తిశేషులు కోమటిరెడ్డి సుశీలమ్మ గార్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవ శ్రీ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి గార్ల లా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరం ఉన్నవారికి శంకరం హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు మరియు ఆపరేషన్ చేయించి మరియు కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కండ్లజోడును ఈరోజు 300 మంది కి కంటి అద్దాలను స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోపంపిణీ చేయడం జరిగింది. మానవసేవయే- మాధవసేవాంటూ పేదలు బడుగు బలహీన వర్గాల కు అండగా నేనున్నానంటూ ప్రతి విషయము లో దాతృత్వాన్ని చాటుకుంటున్న గొప్ప వ్యక్తి శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు వీరి సహకారంతో సేవా కార్యక్రమాలు పేదలకు అందించటం గొప్ప విషయమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాట్లాడుతూ చెప్పారు. మునుముందు స్వచ్ఛందంగా తన సొంత డబ్బులతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచుటము దేంగా నిర్ణయించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ డిసిసి కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఉప్పల విజయలక్ష్మి మాజీ సర్పంచ్



కొండ్రెడ్డి నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ మండలయూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిలుకూరి శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్లు ఉప్పరగొని యాదయ్య బోమ్మరబోయిన రాధా రవికుమార్ మహేశ్వరం విఘ్నేశ్వర్ రాస మల్ల గాలయ్య బలుగూరి శివ అంతటి స్వామి గౌడ్ సింగం కృష్ణ రేవనపల్లి గోపాల్ ఉప్పల రాజయ్య రాస మల్ల వెంకటయ్య రాస మల్ల సత్తయ్య ఈసం శివకుమార్ జక్క నాగభూషణం గునిగంటి రాజు గౌడ్ ఎర్రోళ్ల ముత్తయ్య దూసరి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్









**కామేపల్లి,సెప్టెంబర్ 30 (భద్రాద్రిన్యూస్):** శ్రీదుర్గ దేవి శరన్నవరాత్రి దసరా పండుగ ఉత్సవాల వేడుకల సందర్భంగా కామేపల్లి మండల పరిధిలోని పరిసర ప్రాంతమైన పండితాపురం గ్రామంలో కొమ్మినేపల్లి శరత్ సెంటర్,కొత్త కాలనీ తిరపయ్య సెంటర్ పలు మండపాలను సందర్శించి కొలువై ఉన్న అమ్మవారిని దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు.సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపం దుర్గా దేవి అమ్మవారి ప్రాప్తు చల్లని దయవలన ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు ఉండాలని, అదేవిధంగా గ్రామాలలో పం టలతో పచ్చగా కళకళలాడాలని, కోరుకున్నారు.తదనంతరం కొత్త కాలనీ సెంటర్లో శ్రీ మేరా మాయాడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయ క్ యువసేన యూత్ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మల్లి బాబు యాదవ్ ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో ప్రభు త్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇండ్లు మంజూరు అవుతాయని,రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,వీలైనంత తొందరగా నిర్మించుకోవాలని,ప్రతి సోమ వారం నిర్మాణం స్థాయిని బట్టి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే బిల్లులు పడతాయని తెలిపారు.వచ్చే నెల 9వ తారీకు నుండి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మనమంతా పూర్తి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని, పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, ఎస్ కె రబ్బానీ పాషా, మేకల లక్ష్మీనారాయణ శీలం పుల్లయ్య,చల్ల మల్లయ్య మేకల మహేష్, భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాదు బాధావత్ నాగరాజు దేరంగుల తిరపయ్య, బండి లక్ష్మీనర్సు,లకావత్ మహేష్,ఎం కృష్ణ ప్రసాద్, బోడ నాగు,బానోత్ సీతారాములు బానోతు ముత్తయ్య, జగపతిబాబు, భాను శ్రీను గుగులోతు ఉపేందర్, జన్నారపు లింగయ్య, దారావత్ రవి,పిచ్చయ్య, ధరావత్ ఉపేందర్ నంద రవి,దారవత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం









- మానవ దృక్పథ్యంతో వంద మందికి పైగా బాక్సులు పంపిణీ
- బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాలే శీను యాదవ్
- గ్రామ యువతి మహిళలకు బహుమతిని అందించారు

**కామేపల్లి,సెప్టెంబర్30 (భద్రాద్రిన్యూస్):** కామేపల్లి మండల పరిధిలోని మద్దునపల్లి గ్రామపంచాయతీ యందు దేవి శంకర నవరాత్రి ఉత్సవాలతోపాటు బతుకమ్మ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న గ్రామ యువతి మహిళలకు బహుమతుల ప్రధానం చేసేందుకు అందరికీ ఆదర్శం ఉండాలని బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ అన్నారు. సోమవారం మద్దులపల్లి గ్రామంలో వైభవంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోయువతి మహిళలకు గిఫ్ట్ లంచ్ బాక్సులు చేయూత ఇవ్వడం ఆయనకు సరైన ఆదర్శమని ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉండాలని మంచి మనసున్న నాయకుడు వారికి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు శ్రీను యాదవ్ మానవ దాతృత్వం పట్ల హర్షం వ్యక్తం చేసిన మహిళలు జాలే శ్రీను యాదవ్ చేసే ప్రతి యొక్క సేవలు ప్రజల కోసమేనని అభినందనీయం అని మహిళలు ప్రశంసించారు గ్రామంలో 9 రోజులు పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలతో వైభవంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సుమారు 100మంది మహిళలకు లంచ్ బాక్సులు బహుమతిగా పంపిణీ చేసిన శ్రీను యాదవ్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా దేవి భక్తజన కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం





**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 30 ( భద్రాద్రి న్యూస్) :** మండలంలోని సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ దుర్గా మాత భక్తజన బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రోత్స వాలలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు.చల్లమల్ల కృష్ణారెడ్డి మరియు ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ దైవ సంకల్పంతో ఏర్పాటు చేసుకున్న అమ్మవారి నవరాత్రోత్సవాలను కుల మత భేదాలు లేకుండా జరుపుకోవాలని, స్నేహ సంబంధాలు బలపరుచుకోవాల ని అందరు కలిసి ఐక్యమత్యంతో జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడిపం టలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నామని డబ్బు .ధనం .అమ్మవారి దైవ సంకల్పం ముందు ఏది పనికిరాదు అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో ముందుకు సాగుతూ ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో జరపుకోవాలని. అమ్మవారి దీవెనలు పొందాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దుర్గా మాత భక్తజన బృందం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబారాన్ని అంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు





- వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు
- బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 30 (భద్రాద్రి న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ బస్తి లోని తాటిపల్లి ఎంక్లేవ్లో గల తాటిపల్లి శంకరబాబు-రాజేశ్వరి స్వగృహంలో బతుకమ్మ సంబరాలు ఆడప డుచులు ఆటపాటలతో, కోలాట నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని ప్రముఖ వస్త్రాలయం వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషాలు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. బతుకమ్మ విజేతలు మొదటి విజేత ఎస్. లావణ్యకు రూ. 10 వేల విలువ గల చీర, 2వ బహుమతి బొల్లం నర్సమ్మకు రూ.5వేల విలువ గల చీర, 3వ బహుమతి బొడ్ల జ్యోతికి రూ.3 వేల విలువ గల చీర, కొల్లు నాగమణి, బోగా పద్మావతిలకు కన్సోలేషన్ ప్రైజెస్ ను అందచేశారు. ఈ పోటీలకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. లావణ్య, కోనేరు దివ్య, ఉమెన్స్ కాలేజ్ లెక్చరర్ కె.లావణ్య, డాక్టర్ వందనపు స్వప్నలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి రాజేశ్వరి, అయితా విజయలక్ష్మీ, కంభంపాటి కౌస్తుభమణి, గునిపాటి గిరిజ, చారుగుండ్ల ఉమాసుందరి, పల్లపోతు కవితాలక్ష్మీ, చిత్తలూరి ఆదిలక్ష్మీ, మిట్టపల్లి కుమారి, బోగా పద్మావతి, బోగా మాధవి, పసుమర్తి వాసవి, అత్తులూరి పార్వతి, తెరాల శ్రీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# రాబోయే ఎంపీటీసీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డిలి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30(భద్రాద్రి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో.. .ఈరోజు భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్య క్షులు సుర్వి రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ప్రబారి, ప్రముఖులు మండల పదాధికా రులు ఆ పై స్థాయి నాయ కుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వచ్చేనెల జరగబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల కోసం అందరు సమాయత్తం కావాలని, దానికోసం దసరా పండుగ మరుసటి రోజు అనగా అక్టోబర్ 3వ తారీఖు నాడు ప్రతి గ్రామంలో పార్టీ సమావేశాలు ఏర్పాటుచేసి అట్టి సమావేశాలలో ఓటర్ లిస్టు ముందు పెట్టుకొని వార్డు మెంబర్ నుండి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల వరకు ఆశావాహుల జాబితాను మండల పార్టీకి అందజేయాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా కార్యకర్తల నిర్దేశించి,వచ్చిన రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులు ఎవరు పోటీ చేసినా కూడా కార్యకర్తలందరూ తామే అభ్యర్థులుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ భాస్కర భాస్కర నరసింహ వంగరిరఘు, బండమీది కిరణ్ చిలువేరు వెంకటేశం నందగిరి జగత్ కుమార్ గొల్లూరి యాదగిరి సాగర్ కుకుడాల మహేందర్ రెడ్డి ఆత్మూరి రాములు భూసా శ్రీను కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్ వెలిజాల శీను సురివి వెంకటేష్ గౌడ్ సంగిశెట్టి లక్ష్మీనారాయణ ఉప్మాగుల గిరిబాబు గౌడ్,కోడూరుబీరప్ప, ఏనుగు బుచ్చిరెడ్డి ఉడుగు నాగరాజు గౌడ్ బద్దం యాదయ్య గౌడ్ గుండె మల్లేష్ యాదవ్ ఉడుగు నాగరాజుగౌడ్ శక్తి కేంద్ర ప్రబారీలు ప్రముఖులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఉత్సవాల సందర్భంగా 20,116/-దాతగా నిలిచిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30 (భద్రాద్రి న్యూస్):** మండల కేంద్రంలోని వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి శ్రీ దుర్గా మాత నవరాత్రోత్సవాలు అతి వైభవంగా నిర్వహిస్తూ అందర్నీ ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి పాల్గొని అమ్మవారిని సందర్శించుకున్న సందర్భంగా 20,116/- రూపాయలను చందాగా అందించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ ఎంతో పవిత్రంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ అమ్మవారి దైవ దర్శనాన్ని పొందుతూ సుఖసంతోషాలతో ప్రజలు ఉండాలని అన్నారు అమ్మవారి కృప ఫలితంగానే ఈరోజు మనందరికీ స్వేచ్ఛ ఉండడం ద్వారా ప్రతి ఒక్కరు అమ్మవారిని ఆధార దైవంగా చూస్తున్నారు. అనంతరం వివేకనంద యువకేంద్రం ఆధ్వర్యంలో చల్లమల్ల కృష్ణారెడ్డి గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద కమిటీ సభ్యులు.రాసమల్ల యాదయ్య.చిలి వేరు నర్సింహ్మా. మైలారం రాములు .మినుగు గోపాల్. అన్నం మల్లేశం. అరవింద్ రెడ్డి. సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ వర్షంలోనూ దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

**విజయవాడ,సెప్టెంబర్30 :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శ నానికి భక్తులు పోటెత్తారు. వర్షం కారణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఉచిత దర్శనం క్యూ లైన్‌లో వస్తున్న భక్తులు వానలో తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుంది

- చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్





**చౌటుప్పల్ సెప్టెంబర్ 30(భద్రాద్రి న్యూస్):** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదనిహోచౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అన్నారు. మంగళ వారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డు రామ్ నగర్ లోని దుర్గా యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటు ప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్న దాన కార్యక్రమం ప్రారంభిం చారు. వారు మాట్లాడుతూ.. దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు.హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబు తారు. ఎందుకంటే ఒక పూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తు oదని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ యువజన నాయకులు తొర్పునూరి రవి గౌడ్,మార్గం స్వామి,మార్గం నరసింహ,బెల్లికృష్ణ, కడెంవెంకటేష్, తొర్పు నూరి బాబు, బోదుల మురళి, మార్గం లింగస్వామి, మోగు దాల రాకేష్, జంగయ్య జంగయ్య, చెవగోని మహేష్, ఉత్సా హ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల జడ్పిటిసిగా యువజన కాంగ్రెస్ వారికి కేటాయించాలి



**పాలేరు,సెప్టెంబర్ 30 (భద్రాద్రి న్యూస్):** గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేసి తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా తనకు అవకాశం ఇవ్వాలని అప్పటి సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క కి మరియు అప్పటి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి మండల కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు తిరుమలయపాలెం మండలంలో గతంలో ప్రతి గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలను చేశాడు అలాగే ప్రతి గ్రామం కాంగ్రెస్ నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన తనవంతుగా వారికి అండగా నిలబడ్డారు అలాంటి నిస్వార్ధ నాయకుడు ఎన్ ఎస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రస్తుత పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న గుగులోత్ మోహన్ అమ్మ గారు అయిన గుగులోత్ సుగుణ గారికి లేదా యువజన కాంగ్రెస్ వారికి లేదా మొదటినుండి కాంగ్రెస్ పార్టీ ఉన్నవారికి తిరుమలయాపాలెం మండలం జడ్పిటిసి అభ్యర్థిగా ప్రకటించాలని కోరుకుంటున్నాను.

# కులరహిత సమాజమే కేవీపీఎస్ లక్ష్యం...



- ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించండి...
- సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ

**పాలేరు, సెప్టెంబర్ 30(భద్రాద్రి న్యూస్)** కుల రహిత సమాజమే కేవీపీఎస్ లక్ష్యమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం రూరల్ మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు.ఈ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ...కేవీపీఎస్ సంఘం 1998 అక్టోబర్ 2 వ తేదీన ఏర్పడిందని 27 సంవత్సరాలు పూర్తయి 28వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లాలోని అన్ని గ్రామాల్లో, విధుల్లో ఘనంగా నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. కేవీపీఎస్ 27 ఏళ్లలో అనేక విజయాలు సాధించిందని దళితులపై,మైనార్టీలపై,అట్టడుగు వర్గాలపై ఆధిపత్య వర్గాలు దాడులు చేసినప్పుడు అండగా నిలబడిందని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం,జస్టిస్ పున్నయ్య కమిషన్,ప్రతి దళిత వాడకు స్మశాన వాటిక కోసం రెండు ఎకరాల భూమి కేటాయింపు లాంటి ఎన్నో జీవోలు సాధించడం జరిగిందన్నారు.సంక్షేమ హాస్టల్ లల్లో సమస్యలు పరిష్కరించేందుకు కేవీపీఎస్ చేసిన కృషి అమోఘం అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు ఏపూరి వరకుమార్,మండల నాయకులు మునగాల నాగయ్య,నూకల బాలరాజు,వేముల సునీల్, పడిశాల లక్ష్మణ్,తుమాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం ప్రతినిధి ,సెప్టెంబర్ 30 (భద్రాద్రి న్యూస్):** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక బుర్హాన్ పురంలో శ్రీ భవానీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ మంగళ వారం అతిథిగా హాజరై ప్రారంభించారు.తొలుత ఆయన అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్ర మాలు నిర్వహించడం వల్ల యువత లో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందన్నారు.ఆకలి తో ఉన్న వారికి అన్నదానం చేసిన కమిటీ వారిని ఆయన ఈ సందర్భం గా అభినందించారు. భవిష్యత్ లో ఇటువంటి కార్యక్ర మాలు మరిన్ని చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు మేకల భార్గవ్, లింగన బోయిన సతీష్, రాహుల్, ఉత్తేజ్, సన్నీ,కమల్, నాగ బాబు, శ్రీనాథ్,సిద్దు, కిషోర్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# పూర్వోదయ పథకం అమలు చేయండి

## ఆర్థికమంత్రి నిర్మలకు చంద్రబాబు వినతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్-30 :** పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. దేశంలోని తూర్పు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.

పూర్వోదయ పథకం నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇవ్వాల్సిన నిధులపై చర్చించారు. దీంతో పాటు రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను మరింతగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# బతుకమ్మ సంబరాలు

- దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానోత్సవం





**పాలేరు, సెప్టెంబర్ 30(భద్రాద్రి న్యూస్):ఖమ్మం రూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లోని శ్రీ సాయి బృందావన కాలనీ లో బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పూలక్క తీరుతో పేర్చిన బతుకమ్మలకు గాను దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానోత్సవం చేశారు. దీనికి సిపిఐ నాయకులు దండి రంగారావు ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. అలాగే వెంకట సుధా నగర్ రోడ్ నెంబర్ బి 5 లో శ్రీదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్ , కాలనీవాసులు పద్మావతి గిరిజ అమ్మ, శేషు కుమారి, గుడివాడ శ్రీనివాసరావు, శ్రీనివాస్ చారి, నరసింహారావు, శ్రీనివాస్ రావు, జంపాల కిరణ్ సాయి, కృష్ణా రంజిత్ నరసింహ చారి, వెంపటి రాము, జూసెట్టి రామకృష్ణ, సల్లోజి ఉదయ్ కుమార్, వెంపటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 30( భద్రాద్రి న్యూస్):-** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనం గా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీ షనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందిం చిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందిం చారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు..వైరా ఏసిపి ఎం.ఏ. రహీమాన్, ఎస్సై పి.సత్యనారాయణ, విఆర్ఎస్ఐ వి.వెంక టేశ్వర్లు, ఆర్ఎస్ఐ సలీమ్, ఏఎస్ఐ ఏనుకూరు జె.వెంకటే శ్వర్లు, ఎస్. కె సయాద్‌హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ ఖమ్మం జి.కాంతి, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఆర్ఐ కామరాజు పోలీస్ అసోసి యేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గ్రూప్స్ లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను సన్మానించిన శాలివాహన సొసైటీ





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 30 (భద్రాద్రి న్యూస్):** శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో కుమారి సంగెపు లక్ష్మీసాహితి మరియు శ్రీ పోనుగోటి ఉపేందర్ కి సత్కారం. ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన గ్రూపు 1 2 పరీక్షలలో ఉత్తీర్ణులై గ్రూపు వన్ లో డీఎస్పీగా నియామకమైనటువంటి వైరా పట్టణం శ్రీ సంగెపు వెంకటేశ్వర్లు కవిత దంపతుల పుత్రిక కుమారి సంగేపు లక్ష్మీసాహితిని కలి సిన శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివా హన వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు కుమారి సంగెపు లక్ష్మీసాహితిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విధి నిర్వహణలో ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని అందరిలో మంచి పేరు తెచ్చుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇటీవల ఫలితాలు వెలువడిన గ్రూపు 2 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఎక్సైజ్ ఎస్సైగా నియామకం పొందిన చింతకాని మండలం చింతకాని గ్రామానికి చెందిన శ్రీ పొనుగోటి శ్రీను భాగ్యమ్మ దంపతుల కుమారుడు శ్రీ పొనుగోటి ఉపేందర్ ని కలిసిన శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ ముఖ్య నాయకులు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పొనుగోటి ఉపేందర్ ని అభినందిస్తూ శాలువాతో సత్కరించి విధి నిర్వహణలో భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ సొసైటీ గౌరవాధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎలా సాగరపు ప్రసాద్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి. కుల పెద్దలు గుమ్మడిదల వెంకటనారాయణ సంయుక్త కార్యదర్శి గుమ్మడిల్లి సైదారావు సమన్వయకర్త కొత్తపల్లి సరవయ్య పాల్గొని అభినందించారు

# దేవీ నవరాత్రుల మండపాల వద్ద అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 30 (భద్రాద్రి న్యూస్ ):** 19వ డివిజన్లో రెండు దుర్గమ్మ తల్లి మండపాల దగ్గర మంగళవారం అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేయడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్ర మా లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి దుర్గమ్మ తల్లిని డివిజన్లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఎల్లవేళల చల్ల గా ఉండాలని దుర్గామాతని కోరుకున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాము కార్పొరేటర్ చేతుల మీద గా ప్రారంభించగ అన్నదాన కార్యక్రమానికి జనాలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు మరియు జవాన్ నాగరా జు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయినముత్తయ్య,రవి,ఉపేందర్, పాల్గొన్నారు.

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**పాల్వంచ ,సెప్టెంబర్ 30( భద్రాద్రి న్యూస్):**
ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశిం చారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి మరియు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహ ణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా మరియు గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు.





మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటిం చారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటిం చారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

## నన్ను బలిపశువును చేశారు

### దుర్గమ్మ సన్నిధిలో నటి హేమ వలపోత



చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ కన్నీరు పెట్టుకున్నారు టాలీవుడ్ సీనియర్ నటి హేమ.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న ఆమె.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆలయంలో కన్నీరు పెట్టుకున్నారు..ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తానని తెలిపిన ఆమె.. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది.. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలపనిందలు దుర్గమ్మ తుడిచిపెట్టిందన్నారు.. ఇక, నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే, నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసిందన్నారు.. కానీ, దాని నుండి బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చిందన్నారు.. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేను మర్చిపోలేను.. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.. ఈరోజు నేను గుడిలో ఉండి చెప్తున్నాను.. నేను ఈ తప్పు చేయలేదు అని మరోసారి స్పష్టం చేశారు సినీ నటి హేమ.. కాగా, కొన్ని నెలల క్రితం రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు బెంగళూరు పోలీసులు ప్రకటించడం అప్పట్లో టాలీవుడ్ లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందంటూ పేర్కొన్న పోలీసులు.. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి హేమను అరెస్ట్ చేశారు బెంగళూరు పోలీసులు.. ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధించడంతో ఆమెకు ఊరట దక్కినట్టు అయిన విషయం విదితమే..


## బెట్టింగ్ యాప్‌ల కేసు



### ఇడి విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు

సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.

## మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్ కుమార్




దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు.ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

## బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన తిలక్ వర్మ



భారత్ తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ మీద ఫైనల్లో విజయంతో ఆసియా కప్ 2025 ట్రోఫీని సాధించింది. అయితే పహల్గాం ఉగ్రదాడి, పాక్ బోర్డు చర్యల ఫలితంగా పాకిస్తాన్ మంత్రి, ఏసీసీ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా తీసుకోవాల్సి రావడంతో ఆసియా కప్ ట్రోఫీని భారత ఆటగాళ్లు నిరాకరించడం తెలిసిందే. అయితే ఫైనల్లో ఛేజింగ్ లో భారత్ తడబాటుకు లోను కాగా, కీలక సమయంలో బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన ప్లేయర్ తెలుగు తేజం తిలక్ వర్మ. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 147 పరుగులకు పరిమితం కాగా, ఛేజింగ్‌లో ఈసారి అభిషేక్ శర్మ త్వరగా ఔటయ్యాడు. ఆ వెంటనే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వికెట్ చేజార్చుకోవడం, మరో కీలక ఆటగాడు శుభ్‌మన్ గిల్ సైతం ఔటయ్యాడు. దాంతో కేవలం 20 పరుగులకే భారత్ టపార్డర్ 3 కీలక వికెట్లు కోల్పోయింది. మరోవైపు గాయంతో కీలక ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా సైతం జట్టులో లేడు. మ్యాచ్ ఏమవుతుందా అని భారత అభిమానుల్లో, జట్టులోనూ కంగారు మొదలైంది. కానీ తీవ్రమైన ఒత్తిడిలో నిలబడి ఛేజింగ్‌ను పూర్తి చేశాడు తిలక్ శర్మ. 22 ఏళ్ల యువకుడు ఆసియా కప్ లాంటి ఫైనల్ మ్యాచులో ఒత్తిడిని జయించి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. అసలే ప్రత్యర్థి పాకిస్తాన్ కావడంతో జాగ్రత్తగా ఆడిన తిలక్ చివర్లో వేగం పెంచి షాట్స్ ఆడాడు. శివం దుబేతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పడంతో రికార్డు స్థాయిలో 9వ సారి ఆసియా కప్ విజేతగా భారత్ నిలిచింది. ఫైనల్ మ్యాచ్ సూపర్ స్టార్ తిలక్ వర్మ గురించి ఆసక్తికర విషయాలు ఇక్కడ అందిస్తున్నాం. తిలక్ వర్మ పూర్తి పేరు నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ. తిలక్ 2002 నవంబర్ 8న హైదరాబాద్‌లో జన్మించాడు. నాన్నది మేడ్చల్, కాగా అమ్మది భీమవరం అని ఓసారి తెలిపాడు. పేరుతో ఠాకూర్ అని చూసి వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చామని కొందరు అనుకోవచ్చు. కానీ తాత ముత్తాతల నుంచి కూడా తరతరలా నుంచి ఇక్కడే ఉంటున్నాం. తాను కూకట్‌పల్లిలో జన్మించగా.. తన తల్లిదండ్రులు సైతం నగరంలోనే పుట్టారని తెలిపాడు. తిలక్ వర్మకు అన్న ఉన్నాడు. తను బీటెక్ చేశాడు. అతడు బ్యాడ్మింటన్‌లో నేషనల్ లెవల్‌కు వెళ్లాడు. తండ్రి ఎలక్ట్రికల్ వర్క్ చేసేవారని తెలిపాడు. తెలంగాణ బిడ్డ ఇక్కడ అని కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఏపీకి చెందిన వ్యక్తి విజయాలు సాధిస్తే తెలంగాణ వాడు అయ్యాడా అని ట్రోల్ చేశారు. అయితే తాను తెలంగాణకు చెందిన వాడినని తిలక్ ఓ వీడియోలో స్పష్టం చేశాడు.తిలక్ వర్మ చిన్నతనంలో అతడికి తండ్రి క్రికెట్ కోచింగ్ ఇప్పించడంలో ఇబ్బంది పడ్డారు. కోచింగ్ ఖర్చులు భరించలేకపోయేవారు. టెన్నిస్ బంతితో ఆడుతున్న సమయంలో మొదటి కోచ్ సలాం బయాష్ తిలక్ ను గుర్తించాడు. తన వంతుగా ఆయన శిక్షణ ఖర్చులను భరించి, తిలక్ వర్మకు అవసరమైన కిట్ అందించారు. ఇంటి నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింగంపల్లి అకాడమీకి కోచ్ తన స్కూటర్ మీద తీసుకెళ్లేవారు. మొదట్లో ఫాస్ట్ బౌలింగ్ వేసిన తిలక్‌ను కోచ్ స్పిన్ మీద ఫోకస్ చేయాలని సూచించారు.2018%-%19 సీజన్‌లో తిలక్ వర్మ హైదరాబాద్ తరపున ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేశాడు. తరువాత ఏడాది, అతను దక్షిణాఫ్రికాలో జరిగిన 2020 అండర్-19 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆరు మ్యాచ్‌లు ఆడాడు, మూడు ఇన్నింగ్స్‌లలో 86 పరుగులు చేయగా.. భారత్ ఫైనల్‌కు చేరుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (2021-22)లో హైదరాబాద్ తరపున అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు, ఆ తర్వాత ముంబై ఇండియన్స్ 2022 %ఖూా% వేలంలో తిలక్ వర్మను తీసుకుంది. సెప్టెంబర్ 15, 2023న వన్డేల్లో టీమిండియాకు అరంగేట్రం చేశాడు. అంతకు కొన్ని రోజులముందు టీ20ల్లో భారత్‌కు తొలిసారిగా ప్రాతినిథ్యం వహించాడు తిలక్. ఈ క్రమంలో టీ20ల్లో బెస్ట్ బ్యాటర్లలో ఒకడిగా నిలిచాడు. ఆసియా కప్ 2025 ఫైనల్లో అద్భుత బ్యాటింగ్‌తో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించాడు. తిలక్ వర్మ 53 బంతుల్లో 69 పరుగులతో అజేయంగా నిలిచి భారత జట్టును ఆసియా కప్ విజేతగా నిలిపాడు. ప్రధానంగా బ్యాటర్ అయినా, కుడిచేతి వాటం ఆఫ్-బ్రేక్ బౌలర్‌గానూ సేవలు అందిస్తున్నాడు.

## వైభవ్ సూర్యవంశీ బీభత్సమైన ప్రదర్శన



వైభవ్ సూర్యవంశీ స్ట్రాంగ్ ఎటాక్ తర్వాత ఆస్ట్రేలియా మళ్ళీ కన్నీళ్లు పెట్టుకుంటుంది. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత, ఒక భారీ అవకాశం వచ్చింది. అదే జట్టు, అదే ఫార్మాట్, అదే తేదీ. కాబట్టి, అక్టోబర్ 1, 2024న చేసినట్లుగానే వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీ సాధిస్తాడా? అతను మరోసారి కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడా? ఏడాది క్రితం చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్రిస్బేన్‌లో కూడా మెరుస్తాడా? లేదా అనేది చూడాలి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, ముందుగా, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం క్రితం అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై ఏమి చేశాడో తెలుసుకుందాం. ఆ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీకి చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఇది అండర్-19 మల్టీ-డే ఫార్మాట్‌లో అతని అరంగేట్రం. కానీ, వైభవ్ తన అరంగేట్రంలో భారీ ప్రభావాన్ని చూపించి ఆశ్చర్యపరిచాడు. చెన్నై మైదానంలో ఆస్ట్రేలియన్ బౌలర్లను ఓడించి, అతను కేవలం 58 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 18 సిక్సర్లు, ఫోర్లతో అద్భుతమైన సెంచరీని సాధించాడు. అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 62 బంతుల్లో 104 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌తో అతను ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ యూత్ టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం తర్వాత, అక్టోబర్ 1, 2025న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగే యూత్ టెస్ట్ మ్యాచ్‌లో ఏమి చేస్తాడు? అతను ఏ రికార్డును సృష్టిస్తాడు? ఒకే తేడా ఏమిటంటే, ఈసారి ఆస్ట్రేలియాపై గడ్డపై ఆడనున్నాడు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు బ్రిస్బేన్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మొట్టమొదటి మల్టీ-డే మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్ మొదటి రోజున, ఆస్ట్రేలియా ముందుగా బ్యాటింగ్ చేసి 243 పరుగులు చేసింది. దీంతో, మొదటి రోజు ఆట ముగిసింది. ఇప్పుడు, అక్టోబర్ 1, 2025న, భారత అండర్-19 జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ కోసం మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, అందరి దృష్టి వైభవ్ సూర్యవంశీపై ఉంటుంది.